## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 32

# ఈ గొప్ప ఎత్తబడుట యొక్క క్రమము

## (THE ORDER OF THIS GREAT RAPTURE)

1థెస్స 4:13-18, "…. ఆ మీదట సజీవులమై నిలిచియుందు మనము వారితో కూడా ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడా ఉందుము".

తరువాత, ఈరాత్రి దాని మీద నేను మాట్లాడుతాను. మరియు అంశము ఇలా ఉ ండబోవుచున్నది, "జరుగవలసిన సంగతులు". ఇప్పుడు, గతరాత్రి ఎత్తబడుటను గూర్చి మాట్లాడుచుంటిని, ఈరాత్రి ఈ అంశముమీదనే మాట్లాడుదును, అట్లు గత రాత్రి వర్తమానముతో దీనిని ముడి వేయుదును. ఇప్పుడు, ఒక ఎత్తబడుట ఉండబోవుచున్నది, అది మనకు తెలుసు. అది భవిష్యత్లో జరుగవలసియున్నది. (1)

"ఎత్తబడుట" అనుమాట కనీసము బైబిలులో వాడబడియుండలేదు. మనము మాటను అక్కడ యుంచియున్నాము. బైబిలు చెప్పియున్నది. "పట్టుకొనబడుట, పట్టుకొనబడియుందుట" 1వ థెస్సలోనీకయలో చివరిదినములలో జరుగబోవు ఈ గొప్ప ఎత్తబడుట యొక్క క్రమమును గూర్చి మనము చదువుతాము. దీనిని ఇక్కడ వినండి. మనము 13వ వచనము నుండి ప్రారంభిద్దాము: "ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్ధముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును క్రీస్తు నందుండి మృతులైనవారు. మొదట లేతురు".

ఇప్పుడు, "ఇక్కడ ఒక గొప్ప సంఘటన జరిగియుండుటను మీరు గమనించాలని నేను కోరుచున్నాను. దీనిని తప్పిపోవద్దు. గమనించండి, 13వ వచనము నుండి 16వ వచనము వరకు ఇక్కడ ప్రభువు ప్రత్యక్షము కావటానికి ముందు మూడు కార్యములు జరుగవలసియున్నది. మొదటి కార్యము జరిగినది, గమనించండి: ఆర్భాటము, ప్రధానదూత శబ్ధము, దేవుని బూర,

మూడు కార్యములు జరుగుతాయి ఆర్భాటము, ప్రధానదూతశబ్ధము, దేవుని బూర, యేసు ప్రత్యక్షమగుటకు ముందు జరుగవలెను. ఇప్పుడు, ఆర్భాటము. ఆయన దిగి వచ్చుచుండగా యేసు ఈ మూడిటిని చేసి యున్నాడు. ఒక "ఆర్భాటము", "ఆర్భాటము"
10 అనగా ఏమిటి? అది ముందు బయలు వెళ్ళుచున్న వర్తమానము, సజీవమైన జీవాహారము వధువును ముందుకు తెస్తున్నది.

ఇప్పుడు, దేవుడు తన పనులను చేయుటలో ఒక విధానమును కలిగియున్నాడు. ఆయన ఎన్నడూ తన విధానమును మార్చదు (2)

గమనించండి. ఇప్పుడు శరీరములోనికి జీవము వచ్చుట, ఎత్తబడుట సమీపముగా యున్నదనుటకు ఋజువైయున్నది. శిరస్సు మరియు శరీరము ఒక్కటిగా మారుట మీరు చూచినపుడు, మరియు ఆయన ప్రత్యక్షత దాని సంపూర్ణమైన కొలమానములో యున్నప్పుడు, ఇక శరీరము శిరస్సును స్వీకరించుటకు సిద్ధముగా యున్నదని చూపుచున్నది.

"దేశములు బ్రద్ధలగుచున్నవి, ఇశ్రాయేలు మేర్కనుచున్నది..." నా భావమును గ్రహించారా? తన శరీరమునకు జీవమిచ్చుటను ఆయన ప్రారంభించాడు. తాను విమోచించిన దానికి మధ్యవర్తిత్వపు పని అయిపోయినది. ఎత్తబడుటను ఋజువు చేస్తూ తన శరీరమునకు ఆయన జీవమును తెచ్చుచున్నాడు. (3)

యేసు అన్నాడు. "సొదొమ దినములలో జరిగినట్లుగా," ఇప్పుడు బాగా వినండి, "సోదొమ దినములలో యుండినట్లుగా, మనుష్యకుమారుని రాకడలోను జరుగును, మనుష్యకుమారుడు బయలు పర్చబడినపుడు." (లూకా 17:26-30). ఒక సంఘముగా ఎంతమాత్రము కాదు, ఎంతమాత్రము కాదు వధువు పిలువబడియున్నది. చూశారా? "మనుష్య కుమారుడు బయలు పర్చబడు దినమున". ఏమిటి? సంఘమును శిరస్సుతో కలుపుట, ఐక్యము చేయుట, వధువు యొక్క వివాహము.

మనుష్యకుమారుడు మానవశరీరము లోనికి దిగివచ్చి రెండింటిని ఐక్యముగా చేసినపుడు తిన్నగా దీనిగుండా పెండ్లికుమారుని పిలువు వస్తుంది. సంఘము వాక్యముగా యందవలసియున్నది ఆయన వాక్యమై యున్నాడు, మరియు రెండిటిని ఒక్కటిగా కలుపుటకు, దాని చేయుటకు అది మనుష్య కుమారుని ప్రత్యక్షతను తీసుకొంటుంది. ఒక యాజకుడు కాదు. నా భావమును మీరు గమనించారా?

చూడండి, అది మనుష్య కుమారుడైయున్నాడు (యేసుక్రీస్తు), మన మధ్యకు మానవశరీరములో దిగివచ్చి, మన మధ్య తన వాక్యమును ఎంత యధార్ధముగా చేయునంటే, చివరకు అది సంఘమును (వధువును) మరియు ఆయనను ఒక్కటిగా ఐక్యము చేయును, మరియు తరువాత ఆమె పెండ్లి విందుకు తన ఇంటికి వెళ్ళును. ఆమెన్. ఆమె ఇది వరకే ఐక్యపర్చబడి యున్నది. వివాహమునకు కాదు కాని మనము పెండ్లి విందుకు వెళ్ళుచున్నాము. "మరియు ఒక దూత సూర్యబింబములో నిలిచియుండుట చూచితిని. అతడు గొప్పశబ్దముతో ఆర్భటించి-రండి రాజులమాంసమును సహస్రాధిపతుల మాంసమును బలిష్టుల మాంసమును గుఱ్ఱముల మాంసమును వాటిమీద కూర్చుండువారి

మాంసమును, స్వతంత్రులదేమి దాసులదేమి కొద్దివారిదేమిగొప్పవారిదేమి, అందరియొక్క మాంసమును తినుటకై దేవుని గొప్పవిందుకు కూడిరండని

ఆకాశమధ్యమందు ఎగురుచున్న సమస్త పక్షులను పిలిచెను (ప్రకటన 19:17). కారణము గొర్రెపిల్ల వివాహమువచ్చియున్నది. కానిఎత్తబడుట సెండ్లివిందు కాబోవుచున్నది. వాక్యము ఒక వ్యక్తితో ఐక్యమైనపుడు, తరువాత అప్పుడుఅది ఏమిచేస్తుంది? అది మనుష్యకుమారుని మరలా బయలుపర్చుతుంది, సంఘ వేధాంత పండితులుకాదు, కాని మనుష్యకుమారుడు, వాక్యము మరియు సంఘము ఒక్కటైనది. మనుష్యకుమారుడు ఏమి చేసియున్నాడో, సంఘమును అదే కార్యము చేయును, ఆయన వాక్యమై యున్నాడు. (4)

ఎత్తబడుట భూమి యొుక్క దూళిలో నిద్రించి యున్నవారందరిని కలిపి తీసుకొనబోవుచున్నది, అది దేవునితో నిజమై యున్నది (1థెస్స 4: 16-17).

వారంటారు, "సరే, ఒక ఎత్తబడుట జరుగు తుందని నేను తలంచాను".

"అది ముందే జరిగిపోయినది, నీకు అది తెలియదు. నీవు విడువబడ్డావు. చూశారా?

"సరే ప్రతిదీ వెళ్ళిపోవుచున్నది..." అవునండి.

అది రహశ్య రాకడైయున్నది, అదే ఎత్తబడుటయైయున్నది. దొంగిలించి తీసుకొని వెళ్ళుటకు వచ్చును. ఒక పుస్తకములో నేను చదివినట్లుగా, "జూలియట్ మరియు రోమియో కథ. " అతడు రాత్రి వేళ వస్తాడు, ప్రజలు లోకములో నిద్రబోవుచుండగా, మరియు సంఘము లోకములో నిద్రించుచుండగా అతడు వస్తాడు. అకస్మాతుగా, ఒక కేక వచ్చినది, మరియు బిదానితో వాడు వెళ్ళిపోయారు. చూశారా, అది రహశ్యముగా పట్టుకొని పోవుటయైయున్నది. (5)

ఇక్కడ నేను మిమ్ములను కొంచెము గాయపర్చగోరుచున్నాను. కాని అది నాభావము కాదు. చూశారా? మరికొన్ని నిమిషములలో, ఒక్క నిమిషములో, అట్లు మీరు గ్రహించుటకు నిశ్చయించుకొంటారు. చూడండి క్రీస్తుతో నడిచిన ఆ మనుషులు, "ఏలీయారావలెనని ఎందుకు మొదట లేఖనములు చెప్పుచున్నవి," వారు యోహాను యొక్క సొంత అనుచరులు, కనీసము వారు అతనిని ఎరుగలేదు (మత్తయి 11:2-14). భోధకులు, అని ఎందుకు లేఖనము చెప్పినది? నాభావమును మీరు గ్రహించారా?

ఏలీయా ముందుగా రావలెనని లేఖనము ఎందుకు చెప్పుచున్నది? " (మార్కు 9:11- 13). వారు అతనితో నడచిన శిష్యులు. "ఈ కార్యములకు ముందు ఏలీయా ముందుగా వచ్చి సమస్తమును చక్కబెట్టవలెనని లేఖనము ఎందుకు చెప్పుతుంది". కేవలము అరడజను మందికి మాత్రమే అతడు చేశాడు, అక్కడయున్నది అంతమంది వరకే. చూశారా? దానిని తప్పక స్వీకరించగలిగిన వాళ్ళు అంతవరకే. వారు మాత్రమే దానిని చూచుటకు నిర్ధారించబడియున్నారు.

యేసు అన్నాడు, "అతడు ఇదివరకే వచ్చాడు, మీరు దానిని ఎరిగియుండలేదు. అతడు ఏమి చేయునని లేఖనము ఖచ్చితముగా చెప్పినదో, దానినే అతడు చేచెను. అతడు వారిని పునరుద్ధరించెను, మీ అందరిని, నన్ను స్వీకరించి నన్ను నమ్మినవారిని, అతడు ఏమి చేయునని లేఖనము చెప్పినదో దానినే అతడు ఖచ్చితముగా చేసెను. మరియు వారు అతనికి ఏమి చేయుదురని లేఖనము చెప్పినదో దానినే వారు అతనికి చేశారు. అతడు.ఇదివరకే వచ్చెను, మీదు దానిని ఎరుగలేదు". మీరు సిద్ధముగా యున్నారా?.

మిమ్ములను కొంచెము అదరగొట్టబోవుచున్నాను. ఎత్తబడుటయు ఆరీతిగానే యుంటుంది. అది ఎంతో సామాన్యముగా యుంటుంది సందేహములేదు, అది ఆ రీతిగానే యుంటుంది. ఈ దినములలో ఒక దినమున ఎత్తబడుట వస్తుంది, చివరకు దాని గూర్చి ఎవరికీ ఏమియు తెలియదు.

ఇప్పుడు, మీరు లేవవద్దు, కాని ఒక్క నిమిషము కొంచెము చదవండి. నేను తగినంత నిశ్చయముగా ముగించుచున్నాను. ఎత్తబడుట ఎంత సామాన్యమైన రీతిలో వస్తుందంటే చివరకు తీర్పులు క్రుమ్మరించబడతాయి. మరియు వారు మనుష్య కుమారుని చూస్తారు. వారంటారు, "ఫలానా - ఫలానా" తప్పక కలిగియుండవలెనని మనము అనుకొనలేదా...., ఏలీయా తప్పక మన మధ్యకు పంపబడవలెను? మరియు ఒక ఎత్తబడుట తప్పక యుండవలసి కాదా??

యేసు అంటాడు, "అది ఎప్పుడో జరిగింది, మీరు దానిని ఎరుగలేదు".సామాన్యతలో యున్న దేవుడు.

ఎత్తబడుట.... బహు కొద్దిమంది ఆ వధువులోనికి వెళతారు.

అది ఇలావుంటుంది, బహుశ ఒక్కరు జఫర్సన్ విల్ విడిచి వెళ్ళుతారు. కేవలము ఎవరో అదృశ్యమవుతారు. వారంటారు, "సరే, మీరు ఎన్నడూ... మిగిలిన వారెవ్వరికి తెలియదు. జార్జి యానుండి ఒకరు వెళతారు. చూశారా? ఆఫ్రికాను విడిచి ఒకరు వెళతారు. మనమనుకొందాము, 500 మంది అక్కడ కనబడకుండా వెళ్ళిపోతారు. (1 కొరింథీ 15:51- 54), అది సంఘమంతయూ ఎంతమాత్రముకాదు ఇది వధువైయున్నది. అది సంఘము కాదు ఇది వధువైయున్నది. చూశారా? సంఘము వేలకొలదిగా పైకి వస్తుంది, కాని అది తరువాత పునరుద్ధానములో (ప్రకటన 20:4-6, 11-15), ఒక వెయ్యి సంవత్సరములు కడమ మృతులు బ్రతుకలేదు. చూశారా? కాని వధువులో, 500మంది ఈ నిమిషములోనే భూమిని విడిచినట్లైతే, దాని గూర్చి ప్రపంచమునకు ఏమియు తెలియదు.

యే అన్నాడు, "ఇద్దరు మంచము మీద యుంటారు నేను ఒకరిని తీసుకొంటాను, మరొకరిని విడిచిపెడతాను." అది రాత్రివేళ. "ఇద్దరు పొలములో యుంటారు. (భూమి యొక్క అవతలిభాగమున నేను ఒకరిని తీసుకొంటాను, ఒకరిని విడిచి పెడతాను.

నోవహుదినములలో జరిగినట్లు, మనుష్య కుమారుని రాకడలోను జరుగును." (లూకా 17:26-36).

ఆలోచించండి. అది ఎంత సాధారణముగా ఉండాలో, ప్రతిదీ అంత సాధారణముగా దేవుడు కేవలము మాట్లాడును మరియు ఎత్తబడుటవచ్చును. దేవదూతలు దిగివచ్చి అక్కడకు వెళ్ళి పారలుతో ఎత్తివేసి పాత శవములను బయటకు తీయరు. అది ఏమిటి? ప్రారంభమునుండి పాపములోనే అది పుట్టియున్నది, కాని కొత్తది ఆయన పోలికలో చేయబడుతుంది. అది ఒక రహశ్యమై యున్నది, కారణము ఆయనన్నాడు, రాత్రివేళ దొంగవలె ఆయన వస్తాడు (మత్తయి 24:37-44),

ఆయన ముందే దీనిని మనకు చెప్పియున్నాడు (ఎత్తబడుట), తీర్పులు తాకును పాపము, తెగుళ్ళు, వ్యాధులు, మరియు సమస్తము. తీర్పు సమయములో ప్రజలు మరణము కొరకు వెదుకుతారు గాని అది వారికి దొరకనే దొరకదు (ప్రకటన 9:6). "ప్రభువా, మొదటగా ఒక ఎత్తబడుట యుంటుందని నీవు చెప్పావు, మరి ఈ తీర్పు మా మీద ఎందుకు? అని వారంటారు.

ఆయన వారితో అంటాడు, "అది ముందే వచ్చినది, మీరు దానిని ఎరుగలేదు". దేవుడు సామాన్యతతో తన్నుతాను దాచుకొనుచున్నాడు. ఓ, మై, మంచిది. అది ఇదివరకే జరిగియున్నది, కాని మీకు అది తెలియదు.'

ఎందుకు విశ్వాసులు ఆయన రాకడయొక్క సామాన్యమైన సూచనలను గుర్తించరు? లేఖనము ద్వారా చెప్పబడిన ఈ కార్యములన్నిటి కొరకు వారు ఎదురు చూస్తున్నారు, మరియు చీకటి సూర్యుని కమ్మును, చంద్రుడు తన కాంతిని ఇయ్యడు, ఇవన్నియూ జరుగబోవుచున్నవి (మత్తయి 24:29-31), (6)

అందుచేత, మనము అంతములో యున్నామని మనకు తెలియును. మనము ఇక్కడ యున్నాము. ఎంత దూరములో యున్నామో నాకు తెలియదు ఆయన ఎన్నడూ మనలను దానిని ఎరుగనియ్యడు, కారణము రాత్రి వేళ దొంగ వచ్చినట్లు ఆయన రాకడ యుండును. కాని స్నేహితుడా, సోదరుడా, సహొదరి, చూడకుండా మనము సిద్ధపడదాము, మనలను మనము శుద్ధిపర్చుకొందాము. చూశారా, కారణము లోకము తిన్నగా ముందుకు వెళుతుంది. అది జరిగిపోయినదని కనీసము వారికి తెలియదు. కనికరము యొక్క ద్వారములు మూయబడినపుడు, బోధకులు రక్షణను గూర్చి భోధిస్తూనే యుంటారు. ప్రజలు మారు మనస్సు పొందవలెనని చెపుతారు, ఇదివరకు జరిగినట్లే అంతా తిన్నగా ముందుకు వెళతారు. ఇతర యుగములలో అది జరిగినది మరియు అది ఈ యుగములో జరుగుతుంది. ఎత్తబడుట ఎంత అకస్మాతుగా ఎంత వేగముగా యుంటుందంటే, వారు వెళ్ళి పోయియున్నారని లోకము ఎన్నడూ గ్రహించలేదు. అది

నిజము దాని గూర్చి వారికి ఏమియు తెలియదు. ఆయన వచ్చి ఆమెను దాటించి వేయును. అది అయిపోయినది దానిగూర్చి వారికి కనీసము తెలియదు. కాబట్టి ప్రార్ధనలో యుందండి. నాకొరకు ప్రార్ధించండి, నేను మీ కొరకు ప్రార్ధిస్తాను. ఆ "ఘడియ ఎప్పుడో మనకుతెలియదు. కాని అది త్వరలోనే యుంటుందని మనమునమ్ముదుము. వాటినుండి దూరముగా యుండండి, సువార్తతోనిలిచియుందండి. చూశారా? అక్కడే మెరిసే నిలబడి ఇప్పుడు ప్రార్ధించండి. (7)

=వటవతీవఅఒవం:

1. జరుగునైయున్న సంగతులు, పేరా 20,
2. ఎత్తబడుట, పేరా 128–131.
3. క్రీస్తు బయలుపరచబడిన దేవుడైయున్నాడు. పేజీ 77/78.
4. ఆయన వాక్యమును ఋజువు చేయుట. (64–0816) పేరా. 236
5. ప్రభువా కేవలం మరొక్కసారి మాత్రమే. (63–0628%వీ%) పేరా 203–206)
6. సామాన్యతలో దేవుడు. పేజి 57–59. మీలోనున్నవాడు. పేరా 25.
7. ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 33